పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

- కలెక్టర్ సిక్తాపట్నాయక్
- నారాయణపేట, మక్తల్, మద్దూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టుల ప్రగతి నివేదికలపై సమీక్ష
- సూపర్‌వైజర్ల పనితీరుపై అసంతృప్తి

నారాయణపేట టౌన్, ఆగస్టు 29: సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తమ పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ సిక్తాపట్నాయక్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నారాయణపేట, మక్తల్, మద్దూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టుల ప్రగతి నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఆగస్టు నెలలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తమ పరిధిలో ఎన్ని కేంద్రాలను సందర్శించారో అడిగి తెలుసుకున్నారు. మద్దూర్ సెక్టార్‌లోని సూపర్‌వైజర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే ఉంటే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. కలెక్టర్‌తో జరిగే సమావేశానికి సమగ్ర వివరాలతో, పూర్తి స్థాయి నివేదికలతో హాజరు కావాలని, తప్పుడు లెక్కలు చూపి తప్పుదోవ పట్టిస్తే చర్యలు తీసుకుంటానన్నారు. మూడు రోజుల్లో సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో జయ పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందిస్తాం..

పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందిస్తామని కలెక్టర్ అన్నారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కలెక్టర్లతో నిర్వహించిన వీసీలో పేట కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే అధికారులు సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఐదు ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలియజేశారు. వీసీలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో మధుమోహన్, డీపీవోకృష్ణ, డీఎల్‌పీవో సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

విద్యా ప్రమాణాలు పెంచాలి: డీఈవో

జడ్చర్లలో ధ్యాన్‌చంద్ చిత్రపటం నివాళులర్పిస్తున్న డీఈవో రవీందర్

జడ్చర్ల, ఆగస్టు 29: తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సాధించేలా విద్యాబోధన చేయాలని డీఈవో రవీందర్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జడ్చర్ల మున్సిపాలిటీలోని బాదేపల్లి ఉన్నత పాఠశాలను డీఈవో రవీందర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం పాఠశాల ప్రార్థనలో పాల్గొన్నారు. జాతీయక్రీడాదినోత్సవం, వ్యవహారిక భాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రముఖ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణతో పాటు తరగతి గదులను, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇబ్రహీం, సునీల్‌కుమార్, గోపాల్, శంకర్‌బాబు తదితరులు ఉన్నారు.

సెట్విన్ శిక్షణ నిరుద్యోగులకు వరం

జడ్చర్లలో భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావు

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఆగస్టు 29: సెట్విన్ శిక్షణ కేంద్రం నిరుద్యోగులకు వరం లాంటిదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం సెట్విన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన భవనాన్ని సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండి వేణుగోపాల్‌రావుతో కలిసి పరిశీలించారు. జడ్చర్లలో ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రానికి సంబంధించి భవననిర్మాణ పనులు జరుగుతున్నాయని, నెల రోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలామంది నిరుద్యోగ యువకులు కంపెనీల్లో ఇంటర్వ్యూలకు వెళితే నైపుణ్యత లేదని తిప్పి పంపుతున్నారని, అలాంటి నిరుద్యోగుల కోసం సెట్విన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు 23సెట్విన్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయని, 24వది జహీరాబాద్‌లో, 25వ కేంద్రం జడ్చర్లలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం దాదాపు 80వేల మందికి నైపుణ్యా శిక్షణ ఇస్తామని, 7వ తరగతి చదివిన వారి నుంచి డిగ్రీ వరకు చదివిన వారంతా శిక్షణ తీసుకోవచ్చని చెప్పారు. జడ్చర్లలో అక్టోబర్ మొదటి వారంలో ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండ: ఎమ్మెల్యే జీఎంఆర్

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యేజీఎంఆర్

దేవరకద్ర, ఆగస్టు 29: ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకే సీఎంఆర్‌ఎఫ్ పథకం ఉందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపన్‌పల్లికి చెందిన నిర్మలకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.2లక్షల ఎల్‌వోసీని గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఆగస్టు 29: చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన ఖాజామైనోద్దీన్ కుమార్తె తబస్సుమ్‌ను హైదరాబాద్‌లో సీబీఐటీ కాలేజీలో ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్నది. విద్యార్థిని పైచదువుకు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తబస్సుమ్ పైచదువుల నిమిత్తం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు.

చెరువులు, కుంటలను కాపాడాలి

జడ్చర్ల, ఆగస్టు 29: జడ్చర్ల మండలంలో ఆక్రమణలకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్లలోని అంబేద్కర్ కళాభవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఐటీయు తెలుగు సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వివిధ ప్రజాసంఘాల నాయకులతో పాటు రాజకీయపార్టీల నాయకులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాదేవివెంకటేశ్, నడిమింటి శ్రీనివాసులు, భాగికృష్ణయ్య, కృష్ణయాదవ్, యాదగిరి, చాంద్ కాన్, వడ్లశేఖర్, లకేష్, రమేష్, రాజేందర్, వెంకటయ్య, శ్రీనివాసులు, శేఖర్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 29.08.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింటు శ్రీమతి శశికళ భర్త రాములు, వృత్తి గృహిణి, నివాసము కోడుపర్తి, గంగాపూర్, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, బాదేపల్లి గ్రామము మరియు శివారులోని సర్వే నెం. 147/బి నందలి ప్లాట్ నెంబరు 57, విస్తీర్ణము 200 చదరపు గజములు గల ప్లాటుకు నా క్లయింటు యజమాని. పై కనబరచిన ప్లాటుకు సంబంధించిన లింకు దస్తావేజు నెం. 1687/1987, ఎస్.ఆర్.ఒ. జడ్చర్ల ప్రస్తుతము నా క్లయింటు ఆధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

పై ప్లాటుకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 56, పడమర: ప్లాటు నెం. 58, ఉత్తరం: ప్లాటు నెం. 78, దక్షిణము: 30 ఫీట్ల వెడల్పు రోడ్డు

Gopal Jhawar, B.A. LL.B., Advocate,
H.No.30-141, Venkateshwar Colony, Jadcherla-509301.
Mahabubnagar District, Cell: **9291211196**

తల్లీబిడ్డ అదృశ్యం

జడ్చర్ల, ఆగస్టు 29: మున్సిపాలిటీలోని ఎర్రగుట్ట డబుల్‌బెడ్‌రూం ప్రాంతానికి చెందిన జ్యోతి(31), సంజయ్(8), హిందూ(7)తల్లీబిడ్డలు కనిపించడం లేదని ముద్దంగుల వెంకటేష్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు.. వెంకటేశ్ భార్యా, ఇద్దరు పిల్లలతో ఎర్రగుట్ట ప్రాంతంలో నివాసముంటున్నాడు. బుధవారం ఉదయం 9గంటల సమయంలో వెంకటేశ్ రోజులాగే కూలీ పనికి వెళ్లాడు. సాయంత్రం 6గంటల సమయంలో ఇంటికి రాగా భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు కనిపించలేదు. ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు రాజేశ్ అనే వ్యక్తిపై అనుమానం ఉందని పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ మహబూబ్‌నగర్, భగీరథ కాలనీ, E/F, 200 చ.గ.ల ప్లాటు అమ్మబడును, కంపౌండ్ వాల్, గేటు కలదు, క్లియర్ టైటిల్ సంప్రదించండి సెల్: 6301465612
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

హన్వాడ వాసి అవయవ దానం

చెన్నయ్య (ఫైల్)

హన్వాడ, ఆగస్టు 29: హన్వాడ గ్రామానికి చెందిన గుంత చెన్నయ్య(25) ఈనెల 26న ఉదయం 5:15గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హైదరాబాద్‌లోని ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. దీంతో వారి కుటుంబ సభ్యుల అనుమతితో చెన్నయ్య అవయవాలను ఉస్మానియా దవాఖానకు దానం చేశారు. ఈనెల 25న తల్లి అనారోగ్యంతో చనిపోయారు. అదే వారంలో కొడుకు కూడా చనిపోవడం అందరినీ కలిచివేస్తున్నది. తండ్రి ఇద్దరు కుమారులు ఉన్నారని, వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సెప్టెంబర్ 1న అవార్డు ప్రదానోత్సవం

పాలమూరు, ఆగస్టు 29: ప్రముఖ కవి డా.బాణాల శ్రీనివాసరావు రచించిన రాత్రి సింఫని కవితాసంపుటి 2023 సంవత్సరానికి ఎంపికైనట్లు పాలమూరు సాహితీ అధ్యక్షుడు డా.భీంపల్లిశ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1న ఆయనకు అవార్డు ప్రదానోత్సవంలో భాగంగా శాలువా, మెమెంటోతో పాటు రూ.5,116 ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హై స్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు సంస్థ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వర్‌రావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

ధన్వాడ, ఆగస్టు 29: ధన్వాడ సింగిల్ విండో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని గురువారం తీర్మానం చేశారు. మండల కేంద్రంలోని పీఏసీసీఎస్ కార్యాలయంలో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ 146మంది రైతులకు రూ.67,32,192 మాఫీ అయ్యాయని, ఇంకా 103 మందికి రూ.92,30,674లు రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. ఆధార్‌కార్డులో పొరపాట్ల వల్ల 70మందికి రుణమాఫీకాలేదన్నారు. సీఈవో వెంకట్రాములు మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా రైతులకు 2,250 యూరియా బస్తాలను అందజేశామన్నారు. సమావేశంలో విండో ఉపాధ్యక్షుడు బాలరాజు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

దేవరకద్ర, ఆగస్టు 29: మండలంలోని అడవి అజిలాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాషా ప్రాధాన్యతపై వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాసం, పద అంత్యాక్షరి, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమ, భాషోపాధ్యాయుడు గౌరీశంకర్, ఉపాధ్యాయులు భీమ్‌సేన్, విజయలక్ష్మి, మేరీగ్రేస్ విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పేదలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్, ఆగస్టు 29: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. పట్టణంలోని కుర్వగేరికి చెందిన లింగప్పకు ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.75వేలు మంజూరయ్యాయి. గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఎల్‌వోసీ పత్రాన్ని బాధితునికి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, సీనియర్ నాయకులు రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం పంపిణీ

ధన్వాడ, ఆగస్టు 29: దళితులు ప్రభుత్వ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. గురువారం కిష్టాపూర్‌లో దళిత రైతులకు పెట్టుబడి సాయం కింద 45మంది రైతులకు రూ.16లక్షల 64వేల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఈడీ ఖలీల్‌సాబ్, నారాయణపేట మున్సిపల్ చైర్మన్ అనుసూయ, ఎంపీడీవో సాయిప్రకాశ్, తాసీల్దార్ సింధుజా, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

భక్తిభావంతో ఉంటేనే జన్మకు సార్థకత

మరికల్, ఆగస్టు 29: శివ సంకల్పం లేనిదే ఏ కార్యం జరుగదని, భక్తిభావంతో సమాజంలో జీవిస్తేనే జన్మ సార్థకమవుతుందని నేరడగం మఠాధిపతి పంచమ సిద్ధిలింగ స్వామి, శహపూర మఠం అధిపతి గురుపాద స్వామి, కల్లూరు మఠాధిపతి శంభులింగ స్వామి, హోస్పేట్ మఠాధిపతి సిద్ధలింగ స్వామి, శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాత కుర్వగేరిలో వెలిసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష బిల్వార్చనలో పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చనలో పాల్గొన్న మఠాధిపతులు

ఆలయాల అభివృద్ధికి కృషి చేశా

పేట నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. లక్ష బిల్వార్చనలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఆలయ రహదారి సీసీ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మరికల్ కాంగ్రెస్ నాయకులు లంబాడి రాములు ఆలయ ముఖద్వారం నిర్మాణానికి రూ.3లక్షల విరాళాన్ని మఠాధిపతులు, పేట ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు జగదీశ్, శివకుమార్, వీరన్న, బసంత్, సోమనాథ్, అయ్యప్ప, బుచ్చప్ప, వీరేశ్, పేట మున్సిపల్ చైర్మన్ అనసూయ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, ఆగస్టు 29: పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎస్‌వోలు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం పరిసరాలపై అవగాహన కలిగి ఉండి అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో మర్యాదగా, సౌమ్యంగా ఉండాలని, ఆయుధాలు ఉపయోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పీఎస్‌వోలకు నెలకు ఒకసారైనా ఫైరింగ్‌పై శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ఐ నర్సింహ, ఆర్‌ఎస్ఐ శివశంకర్, పీఎస్‌వోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

నవాబ్‌పేట, ఆగస్టు 29: వినియక చవితి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీనాయక్ పేర్కొన్నారు. నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి సీఐ గాంధీనాయక్ హాజరై మాట్లాడారు. వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించే వారు ముందుగా పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని, డీజే సౌండ్ సిస్టం పెట్టవద్దని సూచించారు. మంటపాల వద్ద విద్యుత్ ఏర్పాటు కోసం ట్రాన్స్‌కో శాఖ అనుమతి పొందాలని, రాత్రి 10తర్వాత సౌండ్ సిస్టం పెట్టవద్దన్నారు. కార్యక్రమంలో డీటీ గాయత్రి, ట్రాన్స్‌కో ఏఈ సంతోష్‌కుమార్, ఏఎస్సై సంతోష్‌కుమార్, నవాబ్‌పేట తాజా మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

మహ్మదాబాద్, ఆగస్టు 29: ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని మహ్మదాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయా గ్రామాల ప్రజలకు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాజేశ్వర్, ముకుందం, ఇసా, అప్సర్, సాబేర్, దస్తయ్య, శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ

జడ్చర్ల, ఆగస్టు 29: మున్సిపల్ కమిషనర్‌పై శానిటేషన్ కార్మికులు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నగేశ్‌పై జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. కార్మికుల సమస్యలు, కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్మికుల పట్ల వ్యవహరించిన తీరుపై కార్మికుల నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు పలు విషయాలను సీఈవో దృష్టికి తీసుకువచ్చారు. కమిషనర్ రాజయ్య కార్మికుల పట్ల ఏకపక్షంగా కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, యూనియన్ నాయకుడిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తానని, పది మంది కార్మికులను క్రమశిక్షణ చర్యల కింద తొలగిస్తానని బెదిరిస్తున్నారని కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్, సీఐటీయూ నాయకులు సత్తయ్య, మహేశ్ తెలిపారు.

ఉద్యోగ విరమణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

జ్ఞాపికను అందజేస్తున్న మాజీఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, ఆగస్టు 29: మున్సిపాలిటీలోని బాదేపల్లి హరిజనవాడ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరయ్యారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎర్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఎదగాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, విద్య నేర్పిన గురువులు దేవుడితో సమానమని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, ఎంఈవో మంజులాదేవి ఉన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బాలానగర్, ఆగస్టు 29: ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడని బాలానగర్ ఎస్సై తిరుపాజీ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కొందుర్గు మండలం పర్వతాపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ రాములు (38) బుధవారం రాత్రి బాలానగర్ మండలం పెద్దాయపల్లి శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తాగుడుకు బానిసైన రాములు స్వగ్రామంలో రూ.సుమారు 3లక్షల వరకు అప్పులు చేశాడు. దీంతో కుటుంబ పోషణ భారమై కొంతకాలంగా షాద్‌నగర్‌లో నివాసం ఉంటూ అత్తగారు ఇప్పించిన ఆటోను తోలుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇక్కడ కూడా రూ.3లక్షల వరకు అప్పులు చేశాడు. బుధవారం మధ్యాహ్నం అత్తగారి ఊరైన రాజాపూర్‌కు వెళ్లగా అప్పులు ఇచ్చినవాళ్లు, బాకీ తీర్చాలని ఒత్తిడి చేస్తున్న విషయం అక్కడ బయటపడింది. ఆటో నడిపుతూ భార్యా పిల్లలను పోషించుకోక ఈ అప్పులు ఏమిటని అత్తగారు నిలదీశారు. దీంతో మనస్థాపానికి గురైన రాములు బుధవారం అర్ధరాత్రి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం పశువుల కాపరులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య కావేరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శవపరీక్ష కోసం మృతదేహాన్ని జడ్చర్ల దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

కరెంట్ షాక్‌తో కోడే మృతి

ధన్వాడ, ఆగస్టు 29: మండలంలోని మంత్రోనిపల్లికి చెందిన రైతు జక్లేర్ చెన్నప్ప బుధవారం సాయంత్రం పొలంలో కట్టేసి ఉండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతిచెందినట్లు రైతు చెన్నప్ప తెలిపారు. కోడే విలువ సూమారు రూ.70వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని యజమాని చెన్నప్ప అధికారులను వేడుకున్నారు.

గొర్రెల కాపరి..

ధన్వాడకు చెందిన గొర్రెల కాపరి నాని(15) నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రమాదవశాత్తు గొర్రెలు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి కరెంట్ షాక్‌తో మృతిచెందాయని కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే మండల కేంద్రానికి చెందిన మల్లేశ్, చంద్రమ్మ కుమారుడు నాని(15) మృతి చెందడంతో మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని రాంచంద్రయ్య, గోవర్ధన్ గౌడ్,కొండారెడ్డి, రహమాన్ పరామర్శించారు.

ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి
- జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీని ప్రారంభం

మక్తల్, ఆగస్టు 29: క్రీడాకారులు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని 13వ జాతీయ క్రీడల దినోత్సవాన్ని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయునిగా బి.గోపాలం ఉద్యోగ విరమణ పొందినప్పటికీ మక్తల్ ప్రాంతంలోని క్రీడాకారుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపేలా ప్రోత్సహిస్తున్నారని, ఆయన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన 15మంది శాలువా, మెమొంటోతో సత్కరించారు. కార్యక్రమంలో పీఈటీలు దామోదర్, అమ్రేష్, మంజుల, వెంకటేశ్‌తో పాటు విద్యార్థులు ఉన్నారు.

క్రీడలు జీవితంలో భాగం కావాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 29: క్రీడలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ట్రైనీ కలెక్టర్ గరిమానరుల అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మినీ స్టేడియం నుంచి నిర్వహించిన క్రీడా ర్యాలీని ఆమె జ్యోతి వెలిగించి, జెండాఊపి ప్రారంభించారు. అనంతరం మైదానంలో క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, డీవైఎస్‌వో వెంకటేశ్, యువజన సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, ఆగస్టు 29: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు అందజేత

జడ్చర్ల, ఆగస్టు 29: జడ్చర్ల మండలం కోడ్గల్ ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులకు గురువారం విశ్రాంత ఉపాధ్యాయులు ఎనుముల చంద్రారెడ్డి టీషర్టులు అందజేశారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించడంతో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డిని సర్పంచ్ నవీన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమతా నవీన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మక్తల్‌లో క్రీడా ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నారాయణపేట మండలంలో..

నారాయణపేటరూరల్, ఆగస్టు 29: డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జాతీయ క్రీడా దినోత్సవ సంబురాలు గురువారం మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. జాజాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి జీహెచ్‌ఎం భారతి, పీడీ నర్సిములు తదితర ఉపాధ్యాయులు పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, ఆగస్టు 29: మండల లయన్స్ క్లబ్, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఎల్కోటి జనార్దన్ రెడ్డి, పీడీ పారిజాత, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాగనూరు మండలంలో..

మాగనూరు, ఆగస్టు 29: మాగనూరు, కృష్ణ మండల పరిధిలోని వివిధ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మాగనూరు కున్సీ వివిధ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఆగస్టు 29: మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో, మరికల్ కస్తూర్బా గురుకుల పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు రాజారాం, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న ట్రైనీ కలెక్టర్ గరిమనరుల

ఊట్కూర్‌లో బహుమతులు అందజేస్తున్న సూర్యప్రకాశ్‌రెడ్డి

జాజాపూర్‌లో చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

కోడ్గల్‌లో టీషర్టులు అందజేస్తున్న రిటైర్డ్ టీచర్లు